01ATP05_01ATP05.qxd 05-12-2024 PM 10:37 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 06 డిసెంబర్ 2024 పేజీలు : 04


# హౌసింగ్ అధికారులు బాధ్యతగా పనిచేయాలి : జిల్లా కలెక్టర్ చేతన్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ చేతన్

**పుట్టపర్తి, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

పేద ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా హౌసింగ్ ఏఈలు, డిఈలు తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. లక్ష్య సాధన విషయాలపై హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటనారాయణతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున హౌసింగ్ అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా 72,353 ఇళ్ల నిర్మాణంలు చేపట్టగా.. దాదాపు 22,500 పూర్తయ్యాయన్నారు. మిగిలిన ఇళ్లను 2025 మార్చినాటికి పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు హౌసింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పనులను వేగవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడంలో వారి అనుమానాలను నివృత్తి చేసి ఇళ్లను సత్వరమే పూర్తిచేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనపై కూడా దృష్టి సారించి, ఇదివరకే మంజూరు చేసిన పనులు పూర్తి అయ్యేలా ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని గృహ నిర్మాణశాఖ అధికారులను ఆదేశించారు. హౌసింగ్ జాబితా వారీగా లబ్ధిదారులందరికీ రిమార్క్స్ సమర్పించాలని కనగానిపల్లి ఏఈ, డీఈలకు సూచించారు. డిసెంబర్ 7న హౌసింగ్ ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పురోగతి కనిపించకపోతే షోకాజ్ నోటీసు జారీ చేయాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు. సమావేశంలో డీఈలు శంకర్ లాల్, శ్రీనివాస్, శివకుమార్ నాయక్, రమణారెడ్డి, ఏఈలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం

**- కరవు జిల్లా విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది - మంత్రి నారాలోకేష్ ఇచ్చిన మాట నిలబట్టుకునే నాయకుడు**

**- అర్బన్ నియోజకవర్గ విద్యార్థుల తరుపున మంత్రి లోకేష్ కృతజ్ఞతలు**



**అనంతపురం అర్బన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలల్లో హాజరుశాతం, విద్యాప్రమాణాల మెరుగుదల కోసం ఇంటర్మీడియెట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించాలని మంత్రి నారాలోకేస్ నిర్ణయం తీసకోవడంపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం అమలు చేయడంపై విద్యార్థి లోకం హర్షం వ్యక్తం చేస్తోందని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో విద్యనభ్యసించడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు వస్తుంటారన్నారు. ఇందులో ఇంటర్ విద్యార్థులకు సాయంత్రం వరకు తరగతులు ఉంటాయన్నారు. పేదరికం వలన చాలా మంది మధ్యాహ్నం భోజనం చేసే పరిస్థితి ఉండేది కాదన్నారు. కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో ఇలాంటి పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోందన్నారు. గతంలో విద్యార్థి సంఘాలు తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలను మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించిన మంత్రి లోకేష్ ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చయాలన్న నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. ఇది కేవలం పేద పిల్లల ఆకలి తీర్చడమే కాకుండా డ్రాప్ అవుట్స్ కూడా కొంత మ ఏర తగ్గే అవకాశం ఉందన్నారు. అందుకే అర్బన్ నియోజకవర్గంఒలని విద్యార్థి లోకం తరుపున మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొ హామీ అమలు చేసుకుంటూ వస్తున్నామని తాజాగా ఈ నిర్ణయం ద్వారా మంత్రి లోకేష్ ఇచ్చిన మాట తప్పే వ్యక్తి కాదన్న అభిప్రాయం అందులో కలిగిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.




మాత్రికాస్ ఫెర్టిలిటీ సెంటర్

MFC MAATRIKAS FERTILITY CENTRE

మాతృత్వం ఒక మాధుర్యం...

...కలలు మీవి... భరోసా మాది.

IVF చికిత్స @ రూ. 80000 నుంచి.!

త్వరగా... ఈ రోజే నమోదు చేసుకోండి

అనంతపురం జిల్లాలో మొదటి క్వాలిఫైడ్ ఫెర్టిలిటీ సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్

మరింత సమాచారం కొరకు 08554-229963 / 7799362222

1వ అంతస్తు, చంద్రా హాస్పిటల్, RTC బస్టాండ్ ప్రక్కన, అనంతపురము.


# కియా పనితీరు భేష్ మంత్రి వాసంశెట్టి సుభాష్

**- కియా అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తాం మంత్రి సవితమ్మ**





పరిశ్రమలో కియా ప్రతినిధులతో చర్చిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్,కియా ప్రతినిధులను పరిశ్రమ పనితీరును అడిగి తెలుసుకుంటున్న మంత్రి సవిత

**పెనుకొండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

కియా పరిశ్రమ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ కార్మిక ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయడం ఎంతో అభినందనీయమైనదని రాష్ట్ర కార్మిక పరిశ్రమలు బాయిలర్స్ ఇన్సూరెన్స్ మరియు ఆరోగ్య సంరక్షణ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం ఆయన కియా పరిశ్రమను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ జౌళీ చేనేత శాకమత్యలు మంత్రి సవిత తో కలిసిసందర్శించి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కియా యాజమాన్యం మంత్రులకు కియా యాజమాన్య ప్రతినిధులు సీఈవో కబ్ డాంగ్లీ, హెచ్ ఓ డి లు మిస్టర్ హాన్, మిస్టర్ మా ,మిస్టర్ శాంగ్ జే డా.పాటిల్, డా. సోమశేఖర్ రెడ్డి లు ఘనంగా స్వాగతించారు. అనంతరం పిఆర్ఓ రాజశేఖర్ ఆధ్వర్యంలో కియా పరిశ్రమ ద్వారా చేపట్టిన అభివృద్ధి సి.ఎస్.ఆర్.పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను మంత్రులు వీక్షించారు. తర్వాత కియా సేఫ్టీ అధికారి రియాజ్ భాషా ఆధ్వర్యంలో జరిగిన ఫైర్ మాక్ డ్రిల్ గ్యాస్ లీకేజీ డెమో ను మంత్రులు తిలకించారు. పరిశ్రమలో అకస్మాత్తుగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన భద్రత చర్యలను ఆధునిక సాధన ద్వారా డెమో నిర్వహించారు. అనంతరం మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కరువు ప్రాంతంలో కియా పరిశ్రమ స్థాపన ద్వారా ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి పొందుతున్నారని, గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కియా పరిశ్రమ స్థాపనకు ఎంతగానో కృషి చేశారని మంత్రి గుర్తు చేశారు. ప్రస్తుతం కియా పరిశ్రమ మరియు అనుబంధ సంస్థలో సుమారు 20వేలమంది దాకా ఉపాధి పొందడం ఎంతో హర్షణీయమన్నారు. కార్మిక శాఖ మంత్రిగా తాను తొలిసారిగా కియా పరిశ్రమను సందర్శించడం తనకెంతో చక్కటి అనుభూతి లభించిందని అంతేగాక ఇతర పరిశ్రమలకు కియా ఎంతో ఆదర్శంగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. కియా యాజమాన్యం కూడా నూతన సాంకేతిక పరిణామాలతో కారులను ఉత్పత్తి చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పలు పరిశ్రమల్లో భద్రత లోపాల కారణంగా 34 మంది మరణించడం జరిగిందని ఇలాంటి ప్రమాదాలు భవిష్యత్తులో పునరావతం కాకుండా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో వసుధ మిశ్రా కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. తద్వారా పరిశ్రమల్లో జరిగే ప్రమాదాలపై భద్రత లోపాల పై వాస్తవ లను నివేదికలు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం కియా పరిశ్రమ లో ఉన్నటువంటి భద్రత సదుపాయాలు ఇతర పరిశ్రమలకు ఎంతో ఆదర్శంగా ఉన్నాయన్నారు. వసుధా మిశ్రా కమిటీ కూడా కియాను సందర్శించి ఆధునిక భద్రత ఏర్పాట్ల చర్యలు గురించి నివేదిక లో పొందుపరచి పరిశ్రమల్లో జరిగే ప్రమాదాల నివారణ కై సాధన చేసే విధంగా చర్యలు గైకొంటామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా కార్మికుల ఆరోగ్య సంరక్షణ కోసం ఈఎస్ఐసి (ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సంస్థ) కేటాయించినటువంటి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన సుమారు రూ . 610 కోట్లు నిధులను గత ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేక పోయిందని మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనతి కాలంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక పరిశ్రమలు స్థాపించబడుతున్నాయని, అలాగే పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కియా పరిశ్రమ లో స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రత్యేకంగా కియా యాజమాన్యాన్ని మంత్రి కోరారు. మంత్రి సవిత మాట్లాడుతూ కియా అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా శ్రీ సత్య సాయి జిల్లాకు కియా పరిశ్రమ స్థాపన ద్వారా గుర్తింపు లభించిందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వల్లనే ఇది సాధ్యమైందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా కియా ట్రైనింగ్ సెంటర్ లో మరింత గా యువతకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి యాజమాన్యానికి సూచించారు. కియా పరిశ్రమ రాష్ట్రంలోనే దినదినాభివృద్ధి చెందుతున్నదని, పరిశ్రమ ను అన్న విధాల ప్రభుత్వం ద్వారా ప్రోత్సహిస్తామని మంత్రి తెలిపారు. సిఎస్ఆర్ పనులకు సంబంధించి ప్రజలకు అవసరమైన మేరకు జిల్లాలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమైన మంత్రి సవిత తెలిపారు. కార్య క్రమంలో కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ బాలు నాయక్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కేశవులు, లేబర్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మినరసయ్య, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అంజిరప్ప తెలుగుదేశం నాయకులు శ్రీరామ్ యాదవ్ త్రివేంద్ర వెంకట్రాముడు కేశవయ్య లక్ష్మీనారాయణ రెడ్డిలు పాల్గొన్నారు.

# డైట్ బిల్లులు రాక...అప్పులు పాలు అవుతున్న వార్డెన్లు...!

**- గత ఐదు నెలలుగా డైట్ బిల్లులు పెండింగ్ - బిల్లులు రాక లబోదిబోమంటున్న వార్డెన్లు**

**- ఇది ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్ వార్డెన్ల పరిస్థితి - తెలిసినా పట్టించుకోని సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు**

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

ప్రతి నెల సక్రమంగా డైట్ బిల్లులు రాకపోవడంతో వార్డెన్లు అప్పులు చేసి విద్యార్థులకు భోజనం పెడుతున్నారు. గత ఐదు నెలలుగా ఇదే పరిస్థితి నెలకొంది. ఈ విషయం ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకపోవడంతో వార్డెన్లు లబోదిబోమంటున్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎస్సీ-80, ఎస్టీ-10, బీసీ-117, మైనార్టీ-2 హాస్టల్స్ ఉన్నాయి. ఇందులో 3వ తరగతి నుండి ఇంటర్ ఆపై వేలాది మంది విద్యార్థులు వసతి పొందుతూ చదువుకుంటున్నారు. 3 నుండి 4వ తరగతి విద్యార్థులకు ఒకరికి నెలకు రూ.1000 నుండి రూ.1150లు, 5 నుండి పదో తరగతి విద్యార్థులకు ఒకరికి నెలకు రూ.1250 నుండి రూ.1400లు, ఇంటర్‌పై చదువులు చదువుతున్న విద్యార్థులకు ఒకరికి నెలకు రూ.1400 నుండి రూ.1600 చొప్పున డైట్ బిల్లులు (చార్జీలు) ను ప్రభుత్వం చెల్లిస్తుంది. అయితే ఎస్సీ, బీసీ హాస్టల్స్‌కు ఈ విద్యా సంవత్సరంలో జూలై, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ ఐదు నెలలుగా ప్రభుత్వం డైట్ బిల్లులను చెల్లించలేదు. ఎస్టీ హాస్టల్స్‌కు అక్టోబర్, నవంబర్ రెండు నెలలు పెండింగ్ ఉన్నాయి. దీంతో వార్డెన్లు తమ జీతంలో సగాన్ని ఇంటికి ఖర్చు చేసి, మిగతా సగాన్ని హాస్టల్ విద్యార్థులకు భోజనం పెట్టడానికి ఖర్చు పెడుతున్నారు. అయినా కూడా సరిపోకపోవడంతో కొందరు వార్డెన్లు నగలు తాకట్టు పెడుతున్నారు. ఇంకొందరు అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చి విద్యార్థులకు భోజనం పెడుతున్నారు. అయితే డైట్ బిల్లులు ఆరో నెల ప్రారంభం అయి ఆరు రోజులు అవుతున్నప్పటికీ కూడా బిల్లులు రాకపోవడం వార్డెన్లకు అప్పులు ఇచ్చిన వారు అప్పులు తీర్చాలని ఒత్తిడి చేస్తున్నట్లు పలువురు వార్డెన్లు వాపోతున్నారు. ఈ విషయాలు ఆయా సంక్షేమ శాఖ ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ డైట్ బిల్లులు మంజూరు చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఎవ్వరికి చెప్పినా సమస్య పరిష్కారం కాకపోవడంతో లోలోపలే కృంగిపోతున్నారు. ఈ సమస్య ఒక్క అనంతపురం జిల్లాలోనే కాదు...రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో ఉందని, కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఐదు నెలల డైట్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, ఇక నుంచి ప్రతి నెల డైట్ బిల్లులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు వార్డెన్లు కోరుతున్నారు. అయితే దీనిపై ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే.



### విద్యార్థులకు అప్పు చేసి పెడుతున్నాం: ఎస్సీ హాస్టల్స్ వార్డెన్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి

రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ హాస్టల్స్‌కు గత ఐదు నెలలుగా డైట్ బిల్లులు రాకపోవడంతో విద్యార్థులకు అప్పులు చేసి భోజనం పెడుతున్నాము. ఒక వైపు చేసిన అప్పులు పెరుగుతున్నాయి. కానీ బిల్లులు మాత్రం రాలేదు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే బిల్లులు మంజూరు చేయాలని కోరుతున్నాం.



### డైట్ బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నాము: బీసీ హాస్టల్స్ వార్డెన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బీసీ హాస్టల్స్‌కు గత ఐదు నెలలుగా డైట్ బిల్లులు మంజూరు కాలేదు. అయినా కూడా విద్యార్థులకు అప్పులు చేసి భోజనం పెడుతున్నాము. జీతాన్ని కుటుంబానికి వినియోగించడం మానేసి హాస్టల్ విద్యార్థుల కోసమే ఖర్చు చేస్తున్నాము. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి డైట్ బిల్లులను వెంటనే చెల్లించి, ఇక నుంచి ప్రతి నెల సక్రమంగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

### బిల్లులు పెండింగ్ ఉన్న మాట వాస్తవమే : ఎస్సీ వెల్ఫేర్ డీడీ ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి



ఎస్సీ హాస్టల్స్‌కు ఐదు నెలలుగా డైట్ బిల్లులు రాలేదన్న మాట వాస్తవమే. ఈ నెలలోనే బడ్జెట్ వస్తుంది. బడ్జెట్ వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులు చెల్లిస్తాం.

### అతి త్వరలోనే చెల్లిస్తాం: డిటిడబ్ల్యూవో రామాంజినేయులు



ఎస్టీ హాస్టల్స్‌కు అక్టోబర్, నవంబర్ రెండు నెలలు డైట్ బిల్లులు మంజూరు కాలేదన్న మాట వాస్తవమే. అయితే అక్టోబర్ నెల బిల్లులు పాస్ చేశామని, ఆర్‌బిఐలో పెండింగ్‌లో ఉంది. ఇక నవంబర్ నెలకు బడ్జెట్ లేదు. బడ్జెట్ వచ్చిన వెంటనే బిల్లులు చెల్లిస్తాం.

### బడ్జెట్ రాలేదు: బీసీ వెల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి



బీసీ హాస్టల్స్‌కు జూలై నుండి ఇప్పటి వరకు డైట్ బిల్లులకు బడ్జెట్ రాలేదు. అందుకోసమే బిల్లులు చెల్లించలేదు. అతి త్వరలోనే బడ్జెట్ వస్తుంది. బడ్జెట్ వచ్చిన వెంటనే బిల్లులు చెల్లిస్తాం.

# కార్మికుల భద్రతే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**-జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి ఉన్న అవకాశాలు పరిశీలిస్తాం -రాష్ట్ర కార్మిక, పరిశ్రమలశాఖామంత్రి వాసంశెట్టి సుభాష్**





సమావేశంలో మాట్లాడుతున్న వాసంశెట్టి సుభాష్, హాజరైన అధికారులు



మంత్రికి పూలమొక్క అందచేస్తున్న జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

**అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

కార్మికుల భద్రతే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక, పరిశ్రమలు, బాయిలర్స్, ఇన్సూరెన్స్, ఆరోగ్యసేవల శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సేఫ్టీ వెల్ఫేర్ ఆఫ్ వర్కర్స్, ఇతర అంశాలు, పరిశ్రమలశాఖపై జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ పరిశ్రమల యాజమాన్యం, కార్మికులు తమకు రెండు కళ్లలాంటివన్నారు. భద్రత పట్ల పరిశ్రమల యాజమాన్యాలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. గత మూడు సంవత్సరాల్లో ఇంతవరకు ప్రమాదం జరగని పరిశ్రమల్లో వారు చేపడుతున్న భద్రత చర్యల గురించి నివేదిక రూపంలో తమ అధికారులకు అందచేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కార్మికుల భద్రత, సంక్షేమం, ఆరోగ్యం పట్ల ఈ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో మొత్తం 24,642 కర్మాగారాలు వుండగా అందులో 1,310 ఫ్యాక్టరీలు ప్రమాదకర రసాయనాలను ఉపయోగిస్తున్నాయని వాటిలో దాదాపు 733 కర్మాగారాలు అధిక ప్రమాద ప్రభావం అనగా మంటలు, పేలుళ్ల విషపూరిత విడుదల కలిగి వున్నాయన్నారు. ఫార్మా, పెట్రోలియం, పెట్రో కెమికల్, ఎరువులు, పురుగుమందులు, ఉక్కు, తదితర కర్మాగారాలు ఈ కోవలోకి వస్తాయన్నారు. అన్ని కర్మాగారాల్లో దాదాపు 11.78 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. కార్మికుల భద్రత, సంక్షేమం, వారి ఆరోగ్యం ఇవన్నీ పర్యవేక్షించుకుంటూ ముఖ్యమంత్రి ఆలోచన ప్రకారం సులభతర వాణిజ్యమే కాకుండా వేగవంత వాణిజ్యానికి తన పరిధిలోని విభాగాలను సంసిద్ధం చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రికి ఈ జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ, ప్రేమ వుందని సూక్ష్మ సాగు విధానంలో ఈ జిల్లా రైతులు ఉద్యానవన పంటల సాగులో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపి సిరులు పండిస్తున్నారని రాష్ట్రానికే కాదు దేశానికి గర్వకారణమైన కియా వంటి కార్ల పరిశ్రమ, ఎన్నో రాష్ట్రాలు పోటీ పడినప్పటికి ఆంధ్రప్రదేశ్‌కు అందునా ఒకప్పటి అవిభాజ్య అనంతపురం జిల్లాకు వచ్చినదన్నా అతి తక్కువ సమయంలో ప్రారంభించిందన్నారు. రాష్ట్రానికి తాము పరిశ్రమలను ఆహ్వానిస్తామని పరిశ్రమలకు ఎటువంటి భయాందోళనలు లేకుండా పనిచేసుకునే వాతావరణం కల్పిస్తామన్నారు. కార్మికులకు వివిధ చట్టాల ద్వారా ఏవైతే ప్రయోజనాలు వున్నాయో అవన్నీ అమలు అయ్యేట్లు చూడాల్సిందిగా కోరుతున్నామన్నారు. కార్మికులు కర్మాగారాల్లో పనిచేస్తున్నారంటే వారి యాజమాన్యాల మీద నమ్మకం వుంటుందని వారి భద్రతను, ప్రాణాలను యాజమాన్యాల చేతుల్లో పెడుతున్నట్లు భావిస్తారని కావునా వారి నమ్మకాన్ని వమ్ము చేయరాదన్నారు. కార్మికులకు కావాల్సిన వ్యక్తిగత భద్రతా పరికరాలు, షూస్, హెల్మెట్, మాస్కులు, అన్ని పరికరాలను యాజమాన్యాలు అందచేయాలని వాటిని ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియచేయాలన్నారు. ముఖ్యంగా కాంట్రాక్ట్ కార్మికులు ఎక్కువ ప్రమాదాలకు గురవుతుంటారని వారికి శిక్షణ ఇవ్వాలని, కంపెనీ కార్మికులతో సమానంగా వారికి భద్రతలో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కర్మాగారాల్లో ప్రమాదాల నివారణకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశ్రాంత ఐఎఎస్ అధికారి వసుదామిశ్రాతో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశారన్నారు. ఆ కమిటీ ఇదివరకే వైజాగ్, చిత్తూరు. తదితర ప్రాంతాల్లో పరిశ్రమలను పరిశీలించాలన్నారు. పరిశీలనలో పేర్కొన్న అంశాలపై నివేదిక వచ్చిన తరువాత పారిశ్రామిక భద్రతపై కమిటీ ఇచ్చిన సూచనలు అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమల శాఖ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి సంబంధించి 1214 జిఒను రద్దు చేసి తద్వారా అమలయ్యే పథకాలను కార్మికులకు అందకుండా వారికి అన్యాయం చేసిందన్నారు. వారి నిర్వాకం వల్ల కేంద్ర ప్రభుత్వం నుండి అందాల్సిన 610 కోట్ల రూపాయల నిధులు కూడా వెనక్కు వెళ్లాయన్నారు. వైఎస్ఆర్ బీమాలో అవినీతి జరిగిందని 3,593 మంది బీమా కోసం దరఖాస్తు చేసుకోగా అందులో 958 మందికి మాత్రమే చెల్లించారని 178 కోట్లు ఇవ్వాల్సి వుండగా 47 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. తన పేరుతో ఎక్కడైనా యాజమాన్యాలు ఫోన్లు చేసి డబ్బులు డిమాండ్ చేస్తే వారిపై ఉన్నతాధికారులకు, మంత్రి పేషికి ఫిర్యాదు చేయాలన్నారు. జిల్లా ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి ఉన్న అవకాశాలు పరిశీలిస్తామన్నారు. ముఖ్యమంత్రి సైతం 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెపిపన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమయ్యే మానవ వనరులు అందించి స్థానికంగా 75 శాతం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం ఆధ్వర్యంలో 30 లేదా 45 రోజుల శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ మాట్లాడుతూ జిల్లాలోని సప్తగిరి క్యాంపర్ జరిగిన ప్రమాదంలో జిల్లా యంత్రాంగం సకాలంలో స్పందించి బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించి వారికి ప్రభుత్వ పరంగా ఉచిత వైద్యం అందించడం జరింగిందన్నారు. అనంతపురంలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే స్థలాన్ని పరిశీలించి తెలియచేయడం జరుగుతుందని దానికి సంబంధించిన చర్యలు చేపడతామని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ డిఆర్ఒ తిప్పేనాయక్, ఫ్యాక్టరీస్ డిప్యూటి చీఫ్ ఇన్స్పెక్టర్ కేశవులు, లేబర్ డిప్యూటి కమీషనర్ లక్ష్మినరసయ్య, ఆయా శాఖల అధికారులు, కర్మాగార యాజమాన్యాలు, వారి ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటినుండి మండల పరిధిలోని గ్రామాల యందు రెవిన్యూ సదస్సులు

**– తహసీల్దార్ ఆర్ సుమతి**

బ్రహ్మసముద్రం.డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని రెవిన్యూ గ్రామాల యందు ఆంధ్ర ప్రదేశ్ ప్రుత్వము మరియు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు గ్రామస్థాయిలోభూములకు సంభందించి అన్నిసమస్యలను పరిష్కరించడానికి రెవిన్యూ సదస్సులు 06.12.2024.తేదీ నుండి 08.01 2025. వరకు నిర్వహించడం జరుగుతుందని సంబంది త అధికారులు.(తహసీల్దార్.వి ఆర్ ఓ.సర్వేయర్.) పల్గొనెరదరని కావున బూసమస్యలు.ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీయొక్క భూముల సమస్యలు పరిష్కరించుకోవాలని మండల తహసీల్దార్ అర్ సుమతి పత్రికా ముఖంగా ప్రజలకు తెలియ చేశారు గ్రామ సభ లు ప్రతి రోజు ఉదయం 9 గంటలకు నిర్వ హిం చ బడును.

## ఎమ్మెల్యే చొరవతో వాటర్ ప్లాంట్ మరమ్మతులు

బ్రహ్మసముద్రం నవంబర్ 5 ప్రభాతవార్త



వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న దృశ్యం

మండలంలోని సూగేపల్లి గ్రామంలో గత ఏడాది క్రితం ఆర్వో వాటర్ ప్లాంట్ (మంచి నీటి శుద్ధ జల కేంద్రం) మరమ్మతలకు గురై గ్రామంలో తాగు నీటి ఇబ్బందులు నెలకొంది. తాగునీటి కోసం గ్రామస్తులు ఇతర గ్రామాలకు వెళ్లి తెచ్చుకునే పరిస్థితి ఉండేది. తాగునీటి సమస్యను ఎన్నికల సమయంలో గ్రామస్తులు మన గౌరవ శాసన సభ్యులు శ్రీ అమిలినేని సురేంద్ర బాబు గారి దృష్టికి తీసుకెళ్లగా అయన స్పందించి ఆర్వో వాటర్ ప్లాంట్ మరమ్మత్తులు చేస్తానని మాట ఇచ్చాడు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే గారు వాటర్ ప్లాంట్ మరమ్మతులు చేయించారు. గురువారం టీడీపీ మండల కన్వీనర్ శ్రీరాములు, స్థానిక సర్పంచ్ వనిత మల్లికార్జున, ఎంపీడీఓ నందకిషోర్, పంచాయతీ కార్యదర్శి అనిత కలిసి ఆర్వో ప్లాంట్ పునః ప్రారంభించారు. కార్యక్రమంలో న్లి ఎంపీపీ మంజుల వన్నూరుస్వామి, ఉప సర్పంచ్ శాంతి మంజు, డీలర్ శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ తమ్మన్న, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా బ్యాళ్ల శివప్రసాద్

**-ఉత్తర్వులు వెలువరించిన డీసీసీ అధ్యక్షుడు వై.మధుసూదన్‌రెడ్డి**

ఉరవకొండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త



డీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన బ్యాళ్ల శివప్రసాద్

అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ (డీసీసీ) ఉపాధ్యక్షుడిగా ఉరవకొండ పట్టణానికి చెందిన బ్యాళ్ల శివప్రసాద్ నియమితులయ్యారు. ఈమేరకు గురువారం పార్టీ జిల్లా అధ్యక్షుడు వై.మధుసూదన్‌రెడ్డి నియామకపు ఉత్తర్వులు వెలువరించారు. ఈ సందర్భంగా బ్యాళ్ల శివప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి నాయకత్వంలో సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీను మరింత బలోపేతం చేయడానికి అందరినీ కలుపుకొని శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్.షర్మిళ, సీడబ్ల్యూసీ సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజనాథ్, జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా ప్రారంభమైన దుర్గాభవాని ఆలయ 7వ వార్షికోత్సవ వేడుకలు

**-భక్తి శ్రద్ధలతో గణపతి, నవగ్రహ, రుద్రహోమాలు**



ప్రత్యేకాలంకరణలో దుర్గాభవాని అమ్మవారి మూలవిరాట్



అమ్మవారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

ఉరవకొండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త

పట్టణంలోని వైకేపీ కార్యాలయం పక్కన గల దుర్గాభవాని ఆలయ 7వ వార్షికోత్సవ వేడుకలు స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం మార్గశిర శుద్ధ చవితి గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. సాయంత్రం వేద పండితులు బృందం ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవాచనము, కలశస్థాపన అనంతరం గణపతి, నవగ్రహ, రుద్రహోమాలు భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా కొనసాగాయి. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌తోపాటు ఉత్సవమూ ర్తులను ప్రత్యేకంగా అంలకరించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి భక్తులు, అమ్మవారిమాలదారులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నా రు. శుక్రవారం అమ్మవారి విశేష ద్రవ్యములతో అభిషేకం, గణపతి, సుబ్రమణ్యపూజ, మల్లేశ్వరస్వామి వారికి రుద్రాభిషేకం, ఛండీ హోమం, అర్చన, అమ్మవారి మూలవిరాట్‌కు విశేష అలంకారం, కుంభాభిషేకం, సాయంత్రం గ్రామోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది.

## సాయి మాలదారుల బిక్షాటన

ఉరవకొండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త

షిరిడి సాయి బాబా మాలదారులు గురువారం ఉరవ కొండలో బిక్షాటన నిర్వహించారు. మాలదారులు బృందంగా ఏర్పడి ఇంటింటికీ వెళ్లి బిక్షాటన చేశారు. ఈ సందర్బంగా మాలదారులు మాట్లాడుతూ బిక్షాటన ద్వారా సేకరించిన బియ్యంతో మాలదారులందరూ ఇరుముడి కట్టించుకొని షిరిడికు వెళ్లి సాయిబాబాకు సమర్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఏడాది రెండు రోజులపాటు బిక్షాటన చేసి వచ్చిన బియ్యంతో ఇరుముడికి కట్టించుకొని షిరిడికు వెళ్లడం ఆనవాయితీగా వస్తోందని వివరించారు.



బిక్షాటన నిర్వహిస్తున్న సాయి మాలదారులు

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

రాయదుర్గం టౌన్ డిసెంబర్ 5 ప్రభాతవార్త



అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన దృశ్యం

రాయదుర్గం పట్టణం నందు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు గురువారం రోజున బాల్య వివాహాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు కళాశాల ప్రధానాచార్యులు కే వీరేష్ ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ ఇంతటి విజ్ఞానం కలిగి ఉండి ఈ కాలంలో కూడా బాల్య వివాహాలు జరుగుతున్నాయంటే బాధాకరమైన విషయమని బాలికలకు తమ తల్లిదండ్రులు ముసలివారు కావడంతో తొందరపడి బలవంతంగా పెళ్లి చేస్తే తరువాత వచ్చేటువంటి పరిణామాల గురించి మరియు బాల్యవివాహాలచట్టం 2006 అమలులో ఉండే విషయం గురించి తమతమ తల్లిదండ్రులకు తెలియజేసి బాల్యవివాహాలను అరికట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి పాల్గొని బాలికల పైన జరుగుతున్నటువంటి విషాదమైన ఘటనలపై విద్యార్థులు ధైర్యంగా ఉండాలని బాల్య వివాహాలు చేసుకోవడానికి కొన్ని కారణాలను వివరిస్తూ ఈ విధంగా జరుగుతుంటే 1098 నెంబర్కు కాల్ చేయమని జరిగినటువంటి సంఘటనలు తెలియజేయాలని ముఖ్యంగా చదువు అవసరమని చదువు అంటే మనం ఏ స్థాయికి ఎదగవచ్చని విద్యార్థినులకు క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య బోధకులు మరియు ఎన్జీవో ప్రెసిడెంట్ కంచె లక్ష్మీనారాయణ పాల్గొని బాల్య వివాహాలు జరుగుతుంటే చూస్తూ ఊరుకోవడం సమంజసం కాదని ప్రశ్నించే తత్వం ప్రతి ఒక్కరికి ఉండాలని ఆయన తెలియజేశారు.

## రుద్రంపల్లి మృతులకు రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప డిమాండ్**

కళ్యాణదుర్గం, డిసెంబర్ 5 ప్రభాతవార్త



సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి సంజీవప్ప

కందుర్పి మండ లం ఎనుముల దొడ్డి పంచాయతీ రుద్రంపల్లి గ్రామంలో మిద్దె కూలి మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరి కి రూ.10 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి సంజీవప్ప డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు . ఒకే కుటుంబానికి చెందిన మృతులు గంగన్న, సంధ్య, శ్రీదేవిలకు ఒక్కొక్కరికి పది లక్షలు చెల్లించాలని,వారి కుటుంబంలో మిగిలిన ఇద్దరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. పక్కా ఇంటి నిర్మాణం తో పాటు చిన్న పిల్లవాడి చదువులు చదివించాలని కోరారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం లో నిరుపేదలకు 3 సెంట్ల స్థల తో పాటు, పక్కా ఇంటి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## జిల్లా మహాసభలు జయప్రదంపై ఎస్ఎఫ్ఐ పోస్టర్లు విడుదల





పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

గుత్తి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో జరగనున్న 32వ ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పరమేశసిద్ధు, రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్‌లు కోరారు. ఈ సందర్భంగా వారు పోస్టర్లను విడుదల చేశారు. రాష్ట్ర ఉమ్మడి జాబితాగా వున్న విద్యా హక్కులను కేంద్రం కాలరాస్తోందని ఆరోపించారు. భవిష్యత్తు పోరాటాలపై ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఈ నెల 17,18తేదీల్లో మహాసభలు జరుగుతాయని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధనుబాలాజీ, శివ, నవీన్‌యాదవ్, సుధాకర్, షెక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన

గుంతకల్లు, డిసెంబర్ 5 ప్రభాతవార్త



బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పట్టణంలోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. పిపి యూనిట్ వైద్యులు డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి, డాక్టర్ అరుణ, డాక్టర్ హరితల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆరోగ్య విద్యాబోధకులు వేణుగోపాల్, సత్యనారాయణలు మాట్లాడుతూ పుస్తకాలు మోసే వయసులో పుస్తెల భారం వద్దని సూచించారు. జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైందని ఎన్నో బాల్యస్మృతులు, జ్ఞాపకాలు ఇందులో వుంటాయన్నారు. ఈ దశలో చాలా మంది విద్యార్థులు బాల్య వివాహమనే దురాచారానికి బలవుతున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఆడ, మగ అనే తేడాలేకుండా ఇద్దరిని సమాన దృష్టితో చూడాలని కోరారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎవరైనా బాల్య వివాహాలు జరిపితే చైల్డ్‌హెల్ప్‌లైన్ నెంబర్ 1098కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆశాకార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆ ఇద్దరు మంత్రులను సన్మానించిన జిల్లా బిసి తెలుగు అగ్రనేతలు

గోరంట్ల, డిసెంబర్ 5 ప్రభాతవార్త

నియోజకవర్గం కేంద్రంలోని కియా కార్ల పరిశ్రమ సందర్శనకు వచ్చిన రాష్ట్ర కార్మికశాఖామంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర బిసి సంక్షేమం, చేనేతజౌళిశాఖామంత్రి సవితమ్మలను జిల్లా బిసి సామాజిక వర్గం అగ్రనేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కియా కార్ల పరిశ్రమ వద్ద గురువారం టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లుకుంట అంజనప్ప, నియోజకవర్గం అధ్యక్షులు చిన్నప్పయ్య, గోరంట్లకు చెందిన బిసి సెల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గిరిధర్‌గౌడ్, తదితరులు మంత్రులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు.



మంత్రులను సన్మానిస్తున్న బిసి నేతలు

## నేల ఆరోగ్యాన్ని కాపాడండి

**-బావితరాలకు ఆరోగ్యమైన నేలను అందించండి**



కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారులు

లేపాక్షి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

ప్రపంచ నేలల దినోత్సవాన్ని లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యార్థులు, రైతుల సమక్షంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏడిఏ అల్తాఫ్‌అలీఖాన్, ఏడిఏ డిఆర్‌సి సనావుల్లా, వ్యవసాయ అధికారి శ్రీలతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏడిఏ అల్తాఫ్‌అలీఖాన్ మాట్లాడుతూ విద్యార్థులకు, రైతులకు మట్టిపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నిస్సారమైన మట్టిని సారవంతమైన మట్టిగా ఎలా తయారు చేయాలో విద్యార్థులకు వివరించారు. హిందూపురం ప్రాంతంలో మట్టి నమూనాలను సేకరించి ఆ నమూనాల ద్వారా మట్టిని ఆరోగ్యవంతంగా చేసి ప్రకృతి వనాలను సంరక్షించే పద్ధతులను విద్యార్థులకు, రైతులకు వివరించారు. సుస్థిరమైన వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడం, సేంద్రీయ ఎరువుల వాడకం, జల వినియోగ నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బిఆర్‌సి ఏడి రవీంద్ర మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ మట్టి ఆరోగ్యాన్ని కాపాడేందుకు చేపట్టిన చేపట్టాల్సిన చర్యలను వివరించారు. అనంతరం విద్యార్థులకు వకృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. అలాగే మూడు నెలల క్రితం విద్యార్థులు రైతుల పొలాల్లో తీసిన మట్టి నమూనాల పరీక్ష ఫలితాల నేల ఆరోగ్య కార్డులను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నవోదయ ప్రిన్సిపాల్ నాగరాజు, భూసారపరీక్ష కేంద్రం అనంతపురం ఏఒలు ఉమామహేశ్వరి, రుమానబేగం, ఏఇఒ పుష్పలత, ఆర్ఎస్‌కె సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మకు జీవితాంతం రుణపడి ఉంటాం

**- గోరంట్ల మండల వడ్డెర సంఘం నాయకుడు రామాంజికి అండగా నిలిచిన మంత్రి సవితమ్మ - రామాంజి అనారోగ్యం పాలవడంతో పరామర్శించడమే కాకుండా రూ.2లక్షల ఆర్థిక సాయం చేసిన మంత్రి సవితమ్మ - ప్రాణాపాయస్థితి నుండి రామాంజి కోలుకోవడంతో మంత్రి సవిమత్మకు ధన్యవాదాలు తెలిపిన వడ్డెర సంఘం**

గోరంట్ల, డిసెంబర్ 5 ప్రభాతవార్త



మంత్రిని సవితమ్మను సన్మానిస్తున్న దృశ్యం



నాడు పరామర్శిస్తున్న మంత్రి (ఫైల్‌ఫోటో)

గోరంట్ల మండల వడ్డెర సంఘం నాయకుడు శిరగవాండ్లపల్లి వడ్డే రామాంజినేయులు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురయ్యారు. పెనుకొండ నియోజకవర్గం వడ్డెర సంఘం నాయకులు రామాంజినేయులు అనారోగ్యంతో బాధపడుతున్నారని అండగా నిలవాలని మంత్రి సవితమ్మను కోరారు. విషయం తెలుసుకున్న మంత్రి సవితమ్మ శిరగవాండ్లపల్లి గ్రామానికి చేరుకుని వడ్డే రామాంజినేయులును పరామర్శించి 50 వేలు తక్షణ ఆర్థిక సాయం అందచేయడమే కాకుండా వ్యక్తిగతంగా అనంతపురం సవేరా ఆసుపత్రిలో వైద్యం చేయించి 2 లక్షలకు పైగా తన సొంత డబ్బును ఖర్చు చేశారు. వడ్డే రామాంజినేయులు మంత్రి సవితమ్మ చొరవతో పూర్తిగా ఆరోగ్యవంతులయ్యారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోరంట్ల మండల వడ్డెర సంఘం నాయకులు మంత్రి సవితమ్మను కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియచేశారు. తీవ్ర అనారోగ్యానికి గురైన వడ్డే రామాంజినేయులుకు అండగా నిలిచినందుకు జీవితాంతం రుణపడి వుంటానని గోరంట్ల మండల వడ్డెర సంఘం నాయకులు మంత్రి సవితమ్మకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప, గోరంట్ల మండల వడ్డెర సంఘం నాయకులు మాజీ సర్పంచు నిడిమామిడప్ప, అమర్, కృష్ణప్రసాద్, గాలి శ్రీనివాసులు, హనుమన్న, వెంకటేష్, నారాయణస్వామి, సరస్వతి, మదన్‌మోహన్, స్టోర్ డీలర్లు సోమశేఖర్, రమణ, మేస్త్రీ వెంకటేష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పమ్రాదంలో వ్యక్తికి గాయాలు

కళ్యాణదుర్గం టౌన్

డిసెంబర్ 05 ప్రభాతవార్త :



ప్రమాదంలో గాయడిన వ్యక్తి.

కళ్యాణదుర్గం నియోజికవర్గం చాపిరి దొడగట్ట గ్రామాల మధ్య లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గురువారం మారెంపల్లి గ్రామ నివాసి రవికి తీవ్ర గాయాలుఅయ్యాయి. వివారల మేరకు కళ్యాణదుర్గం మారంపల్లిలో నివాసం ఉంటున్న ఆటో రవి వేక్తి గత పని నిమితం చాపిరికి వేల్లి వస్తువుడగా దొడగట్ట సమిపంలో పమ్రాదం జరగడంతో రవికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు గమనించి కళ్యాణదుర్గం అసుపత్రీకి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం మోరుగైన వైద్యం కోసం అనంతపురం అసుపత్రికి తరలించారు.

## వివాహ వేడకల్లో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి

గుమ్మఘట్ట, డిసెంబర్ 05 ప్రభాతవార్త:

గుమ్మఘట్ట మండలం భూపసముద్రం గ్రామ వాస్తవ్యులు వైసీపీ సీనియర్ నాయకుడు శివానందప్ప కుమారుడి వివాహ వేడుకల్లో హాజరై నూతన వధువరులను సుఖసంతోషాలతో వర్ధిల్లాలని రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆశీర్వదించారు. ఈ కర్యక్రమంలో వైసీపీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



వధువరులను ఆశీర్వదిస్తున్న మెట్టు

## నేటి నుండి రెవెన్యూ గ్రామసభలు

డి.హీరేహాళ్, డిసెంబర్ 05 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న తహసీల్దార్ అనిల్‌కుమార్

డి.హీరేహాళ్ మండలంలో నేటి నుండి 2025 జనవరి 3వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీన మండలపరిధిలోని పులకుర్తి, మల్లికేతి గ్రామంలోని ఈశ్వర స్వామి దేవాలయం కట్ట వద్ద, 7వ తేదీన కూడ్లురు, గొడిశెల పల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం, గ్రామసచివాలయం వద్ద, 10వ తేదీన దొడగట్ట రచ్చకట్ట వద్ద, 11వ తేదీన కాదలూరు గ్రామ సచివాలయం వద్ద, 12వ తేదీన మురడి, యం.హనుమాపురం గ్రామ సచివాలయం, గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద, 13వ తేదీన హులికల్ ఆంజినేయస్వామి దేవాలయం కట్ట, 17వ తేదీన మలపనగుడి గ్రామ సచివాలయం వద్ద, 18వ తేదీన హెచ్.సిద్దాపురం శిదలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద, 19వ తేదీన ఓబుళాపురం గ్రామ సచివాలయం వద్ద, 20వ తేదీన డి.హీరేహాళ్ గ్రామ సచివాలయం, 21వ తేదీన హెచ్.హోసహల్లి గ్రామ సచివాలయం వద్ద, 24వతేదీన మడెనహళ్లి గ్రామ సచివాలయం వద్ద, 26వ తేదీన లక్ష్మీపురం రచ్చకట్ట వద్ద, 27వ తేదీన లింగమనహళ్లి ఆంజినేయస్వామి దేవాలయం కట్ట, 28వ తేదీన జాజరకల్లు ఆంజినేయస్వామి దేవాలయంకట్ట వద్ద, 31వ తేదీన హిర్ధేహాళ్ ఈశ్వరస్వామి దేవాలయం కట్ట వద్ద, 2025 జనవరి 2వ తేదీన నాగలాపురం, చెర్లోపల్లి గ్రామసచివాలయం, గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద, జనవరి 3వ తేదీన సోమలాపురం గ్రామ సచివాలయం వద్ద రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ రెవెన్యూ గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జాతీయ స్థాయి మెడల్స్ సాధించిన ఎన్‌సిసి క్యాడెట్లు

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 05 ప్రభాతవార్త:



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ రఘురామమూర్తి

స్థానిక కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సిసి క్యాడేట్లు గోపాల్ మరియు యోగేశ్వరి ఉత్తర కాశి లో 15రోజుల పాటు జరిగిన అడ్వాన్స్ ట్రెక్కింగ్ శిబిరంలో అత్యుత్తమ ప్రదర్శన గావించారు. వీరు అక్కడ జరిగిన పరుగు మరియు అబ్స్టాకిల్ రన్నింగ్ పోటీల్లో పాల్గొని గోపాల్ మొదటి బహుతిని, యోగేశ్వరి ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.రఘురామ మూర్తి, ఎన్‌సిసి సిటిఓ జక్కల కిరణ్ మరియు అధ్యాపక బృందం ఆత్మీయ అభినందనలు తెలియజజేశార. దేశ వ్యాప్తంగా 17ఎన్‌సిసి డైరెక్టరేట్స్ పాల్గొన్న ఈ శిబిరంలో మన ఎన్‌సిసి క్యాడెట్లు మంచి ప్రతిభ కనబరిచి రావడం ఎంతో సంతోషదాయకమని, కళాశాల ఎన్‌సిసి ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే ఇంత మంచి పేరు రావడం అభినందనీయమని తెలిపారు.

## టిడిపి యూత్ పదివేల రూపాయలు ఆర్థిక సాయం

కణేకల్లు, డిసెంబర్ 05 ప్రభాతవార్త:



ఆర్థిక సహాయం అందిస్తున్న తెలుగు యూత్ సభ్యులు

రాంనగర్ టిడిపి తెలుగు యూత్ ఆధ్వర్యంలో విద్యార్థికి గుండె ఆపరేషన్ కోసం తన వంతు సహాయంగా పది వేల రూపాయలను అందించారు. కణేకల్లు మండల కేంద్రం రామ్ నగర్‌కు చెందిన బోయ చంద్రకళ రెండు రోజుల క్రితం అస్వస్థకు గురి అయింది. ఆసుపత్రులు తరలించగా గుండెకు సంబంధించిన జబ్బు ఉన్నదని ఆపరేషన్ చేయాలని ఆపరేషన్కు రూ.1.50లక్షలు ఖర్చు అవుతుందని చెప్పడంతో కూలి పనులు చేసుకుంటున్న ఆ పేద తల్లిదండ్రులకు ఏమి చేయాలో తెలియక మాధ్యమాలలో దాతలు ఎవరైనా వేడుకున్నారు. స్పందించిన తెలుగు యూత్ సభ్యులు ఆ అమ్మాయికి ఆర్థిక సాయం అందించారు. చిన్నారి నూరేళ్లు ఆయుఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని తెలుగుదేశం యూత్ సభ్యులు వరుణ్, సుహేల్, వంశీ, సమీర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 05 ప్రభాతవార్త:



పట్టుబడిన మద్యంను చూపుతున్న పోలీసులు

అక్రమాంగా కర్ణాటక మద్యం అమ్ముతున్న మారెంపల్లి కాలినికి చేందిన ఓబులేసు అనే వ్యక్తిని గురువారం అదుపులోకి తీసుకొనట్లు సీఐ యువరాజ్ తెలిపారు. వివరాలు మేరకు కళ్యాణదుర్గం టౌన్‌లోని చౌడమ్మ గుడి విదిలో కర్ణాటక మాద్యం అమ్ముతుండగా అతన్ని అదుపులోకి తీసుకోని 195 టెట్రా ప్యాకెట్లు స్వాదినం చేసుకున్నాట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదుచేసి రిమాండుకు తరలిస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. కళ్యాణదుర్గం పోలీస్ స్టేషన్ టౌన్ పరిదిలో ఎవరైన అక్రమంగా మద్యం, పేకాట, మట్కా, గంజాయి లాంటి ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సీఐ చారవాణి 9490106284 నెంబర్‌కు సమాచారం అందిచాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

గోరంట్ల, డిసెంబర్ 5 ప్రభాతవార్త

పట్టణంలోని బైపాస్‌రోడ్డులో మీసేవా కేంద్రం సమీపంలో గురువారం గుర్తుతెలియని మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతి చెందిన మహిళ వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మహత్య చేసుకున్న మహిళ →



## విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలు ఎంతో ముఖ్యం

- జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు



జెఎన్‌టియుఏ విసిని సత్కరిస్తున్న అధ్యాపకులు

**అనంతపురం సిటీ, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు చదువుతోపాటు నైపుణ్యాలు ఎంతో ముఖ్యమని జేఎన్‌టియు విసి సుదర్శన్‌రావు పేర్కొన్నారు. జేఎన్‌టియుఏ ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో స్టూడెంట్ చాప్టర్ వార్షికోత్సవాన్ని జేఎన్‌టియుఏ ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి అధ్యక్షతన సివిల్ విభాగాధిపతి డాక్టర్ రజిత ఆధ్వర్యంలో నిర్వహజంచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎఎన్‌టియుఏ విసి సుదర్శనరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు నైపుణ్యం మెరుగు పర్చుకునేండుదకు స్టూడెంట్ చాప్టర్ ఎంతో దోహద పడుతుందన్నారు. ప్రతి విద్యార్థి, అధ్యాపకులు నైపుణ్యాలపై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్రిడ్జ, ఇంజినీరింగ్ స్టూడెంట్ చాప్టర్ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారని, దీని ద్వారా విద్యార్థులకు సర్టిపికెట్లతోపాటు పరిశోధన నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు అవకాశాలు ఏర్పడుతాయన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఫర్ మోర్ట్ పిజి ప్రోగ్రామ్ అధికారి శశిధర్‌తోపాటు ఆచార్యులు భానుమూర్తి, వైశాలి గోర్పాడే, అరుణకాంతి తదితరులు పాల్గొన్నారు.

## దాసరి మంజునాథ్‌కు డాక్టరేట్ ప్రధానం

**అనంతపురం సిటీ, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



మంజునాథ్

రసాయన శాస్త్ర విభాగంలో సుదీర్ఘ పరిశోధనలు చేపట్టిన దాసరి మంజునాథ్‌కు డాక్టరేట్ ప్రధానం చేశారు. జెఎన్‌టియుఏ ప్రొఫెసర్ ఆచార్య సుబ్బారెడ్డి, ఆచార్య సత్యనారాయణ పర్యవేక్షణలో రసాయనిక విభాగంలో స్పెషియల్ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ యూరేనియం అండ్ అసోషియేటెడ్ వాటర్ క్వాలిటీ పారా మోటార్స్ ఇన్ గ్రౌండ్ వాటర్ ఆఫ్ రాయలసీమ అన్న అంశంపై డాక్టర్ మంజునాథ్ చేసిన పరిశోధనలకు యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. జేఎన్‌టియుఏ ఇంజినీరింగ్ కళాశాల రసాయన విభాగంలో జర్నల్స్‌కు పిహెచ్‌డి ప్రధానం చేశారు. సత్యసాయి జిల్లా పెనుకొండ మండలం దుద్దేబండకు చెందిన మంజునాథ్ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి డాక్టరేట్ పొందడం పట్ల పలువురు అభినందించారు.

## లక్ష సభ్యత్వాల నమోదే లక్ష్యం

- పద్మశాలి కార్పోరేషన్ డైరెక్టర్ లక్ష్మినరసింహులు



సభ్యత్వాలను తీసుకుంటున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో లక్ష సభ్యత్వాల నమోదే లక్ష్యంగా నపి చేస్తున్నామని పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మినరసింహులు అన్నారు. 10వ డివిజన్‌లో ఇప్పటికే 5వందల సభ్యత్వాలు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. అయితే తమ కాలనీలో టిడిపిలో సభ్యత్వం తీసుకునేందుకు చాలా మంది ఉత్సాహం చూపుతున్నారని, కానీ వారు సభ్యత్వ నమోదు రుసుము చెల్లించలేకపోతున్నారన్నారు. అందుకే తానే సొంత ఖర్చులతో సభ్యత్వ నమోదు చేయిస్తున్నట్లు వివరించారు. ఇందులోకోసం లక్ష రూపాయలను అర్బన్ కార్యాలయంలో టిడిపి నాయకులు కోనంకి గంగారామ్, వ్యక్తిగత కార్యదర్శి శ్రీధర్‌లకు అందించారు. సభ్యత్వ నమోదు ఉంటే రెండేల్లపాటు పేదలకు ఐదు లక్షల వరకు భీమా సౌకర్యం ఉంటుందన్నారు. వారంతా టిడిపి వెంట ఎప్పటి ను ంచో నడుస్తున్నారని అందుకే వారి కోసం తన వంతుగా సాయంగా ఇది చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మెంబర్‌షిప్ కోఆర్డినేటర్ విష్ణు, రజక ఫెడరేషన్ స్టేట్ డైరెక్టర్ పరమేష్, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, రాహుల్, సందేశ్ పాల్గొన్నారు.

## సిసిరోడ్ల నిర్మాణాలను తనిఖీ



సిసిరోడ్ల నిర్మాణాలను తనిఖీ చేస్తున్న అధికారులు

**శింగనమల, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చక్రాయపేట, వెస్ట్ నర్సాపురం ఆకులేడు గ్రామాల్లో జరుగుతున్న పశువుల షెడ్ల నిర్మాణాలను, ఉపాధిహామీ పథకం కింద నిర్మిస్తున్న సిమెంట్ రోడ్ల నిర్మాణాలను గురువారం క్వాలిటీ క ంట్రోల్ అధికారి శేషానందరెడ్డి, ఉపాధిహామీ సిబ్బంది, సచివాలయ సిబ్బందితోకలిసి విస్తృతంగా తనిఖీ చేశారు. పనులలో నాణ్యత పరంగా సమస్యలు ఉన్నవాటికి సలహాలు, సూచనలు తెలిపారు. పనులన్నింటినీ నాణ్యతతో చేయాలని తెలియజేశారు. అనంతరం జరుగుతున్న పనుల కొలతలను చూశారు. ఇందులో ఇసి గంగాధర, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వర్క్ఇన్స్ పెక్టర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రేపటి నుంచి మండల వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు

**కూడేరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

కూడేరు మండలంలో డిసెంబర్ 7వ తేది నుంచి రెవెన్యూ సదస్సులు జరుపుతున్నట్లు కూడేరు మండల ఇన్‌చార్జ తహశీల్దారు మహబూబ్ బాషా విలేకరులకు తెలియజేశారు. రెవెన్యూ గ్రామాల వారీగా గ్రామ సభలు 7వ తేది చోళసముద్రం, 9న తిమ్మాపురం రెవెన్యూ విలేజ్ పి.నారాయణపురం, 11వ తేది ఎంఎం హళ్లి, జయపురం, 13న ఇప్పేరు, 17న కలగళ్ల, మరుట్ల, 21న ఉదిరిపికొండ, 24న కొర్రకోడు, 27న కమ్మూరు, జనవరి 2న బ్రహ్మణపల్లి, 4న గొట్కూరు, 7న కూడేరు గ్రామాలలో ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే సదస్సుల్లో ప్రజలకున్న భూమి సమస్యలు భూ కబ్జాలు, ఫ్రీ మోల్డ్ ల్యాండ్స్, కౌలు రైతు కార్డులు, మ్యూటేషన్, భూ విస్తీర్ణంలో మార్పులు చేర్పులాంటివి ఏవైనా ఉంటే వాటికి అర్జీలు స్వీకరించి, ఆ సమస్యలకు పరిష్కారాలు చూపిస్తామని ఫిర్యాదులను పరిష్కార పోర్టల్లో అన్ని పిటీషన్లను ఆన్‌లైన్‌లో నమోదు చేపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్, విఆర్‌ఓలు, మండల సర్వేయర్ తదితర అధికారులు పాల్గొంటారని తెలిపారు.

## టిడిపి నాయకుల ఇంట ఎమ్మెల్యే గుమ్మనూరు



గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, పామిడి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్‌ను సన్మానిస్తున్న టిడిపి శ్రేణులు

**పామిడి, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

టిడిపి నాయకుల ఇళ్లకు వెళ్లిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వారిని ఆప్యాయంగా పలకరిస్తూ ముచ్చటించారు. మండల పరిధిలోని సొరకాయల పేట దొడ్లో రామాంజినేయులు, పామిడి పట్టణ హనుమాన్ థియేటర్ నిర్వాహకులు రాజేంద్ర ప్రసాద్, నాగేష్ ఇళ్లకు గురువారం చేరుకున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తన తనయుడు పామిడి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్‌తో కలిసి తేనేటి విందులో పాల్గొన్నారు. ఇటీవల జరిగిన వివాహ కార్యక్రమాలకు హాజరు కాలేకపోయిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ దొడ్లో రామాంజినేయులు, రాజేంద్ర ప్రసాద్, నగేష్ ఇళ్లలోని నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు. అంతకుముందు పామిడి, సొరకాయల పేట ప్రాంతాల టిడిపి శ్రేణులు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంతోపాటు ఆయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్‌కు ఘనస్వాగతం పలుకుతూ వారిని సన్మానించారు.

## కుష్టు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

- తరిమెల పిహెచ్‌సి డాక్టర్ శంకర్‌నాయక్



విద్యార్థులతో మాట్లాడుతున్న డాక్టర్ శంకర్‌నాయక్

**శింగనమల, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా కేంద్రంలోని ఉన్నత పాఠశాలతలో గురువారం కుష్టువ్యాధిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తరిమెల పిహెచ్‌సి డాక్టర్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. డబ్ల్యూఐఎఫ్‌ఎస్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గురువారం విద్యార్థులకు రక్తహీనతకు ఐరన్ మాత్రలు ఇవ్వడంతోపాటు, పారామెడికల్ ఆఫీసర్ బాల ఓబులు ఆధ్వర్యంలో విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన తెలియజేశారు. విద్యార్థులకు ఎవరికైనా రాగిరంగు, స్పర్శలేని మచ్చలేమైనా ఉన్నాయా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అశ్వర్థ నారాయణ, నాగమ్మ, ఎఎన్‌ఎం శైలజా, ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు మంజుళ, వెంకటరమ్మ పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి

- తహశీల్దారు బ్రహ్మయ్య



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు బ్రహ్మయ్య

**శింగనమల, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతోందని, మండల వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు బ్రహ్మయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో విఆర్‌ఓలు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా నిర్వహించే రెవెన్యూ సదస్సులను భూ సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారులు, అర్జీదారులకు న్యాయం చేయాలని, ఈ సదస్సుల్లో హౌసింగ్, పంచాయితీ విద్యా సర్వే, ఎస్‌పిడిసిఎల్ రిజిస్ట్రేషన్ సివిల్ సప్లై శాఖల అధికారులతోపాల్గొని సమన్వయంతో పని చేయాలని ప్రజా ప్రతినిధులు ఇందులో భాగం చేయాలన్నారు. గ్రామస్థాయిలోని సమస్యలను, రెవెన్యూతోపాటు ఇతర సమస్యలను కూడా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు ప్రకాష్‌రావు, మండల సర్వేయర్ స్టీఫెన్ వర కుమార్, రీ సర్వే డిటి పునీత్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి, విఆర్‌ఓలు మండల పరిధిలోని సర్వేయర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగులు, ఉపాధ్యాయుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పై వేదింపులు, భౌతిక దాడులు పెరుగుతున్న సందర్భంగా ఉద్యోగుల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులు ఉపాధ్యాయులపై రోజురోజుకూ వేదింపులు, దాడులు పెరుగుతూనే ఉన్నాయని వీటిని అరికట్టడానికి ప్రత్యే కంగా రక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాయచోటి ఉర్దూ పాఠశాలలో అజీజ్ అహ్మద్ అనే ఉపాధ్యాయుని పై విద్యార్థులు దాడి చేయడం వల్ల ఉపాధ్యాయుడు మరణించడం అవమానవీయ చర్య అని, దీనికి పై సమగ్ర విచారణ చేసి కారణం అయిన వారందరినీ కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. చనిపోయిన ఉపాధ్యాయుడు అజీజ్ అహ్మద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. రెవెన్యూ, పంచాయితీ రాజ్, వైద్యశాఖ, రక్షణ శాఖ ఉద్యోగులపై ప్రజాప్రతినిధుల వేదింపులు ఎక్కువ అయ్యాయని, ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఉద్యోగుల రక్షణ చట్టం తేవాలని తెలిపారు.

## పుస్తకావిష్కరణ, పురస్కార ప్రధాన సభ

**అనంతపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో**

స్పందన అనంత కవుల వేదిక ఆధ్వర్యంలో ఆచార్య రాచపాళెం చంద్రశేఖరెడ్డి రచించిన అనంత కవిత్వం పుస్తకావిష్కరణతోపాటు, ఆచార్య రాచపాళెంకు చం.స్పందన 2023 జీవన సాఫల్య పురస్కార ప్రధాన సభ 8 డిసెంబర్ ఆదివారం రోజు ఉదయం 10:30 గంటలకు స్థానిక ఎన్జీఓ హోంలో జరుగుతుందని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర్ శాస్త్రి తెలియజేశారు. దాదాపు 20కిపైగా ఆధునిక కవిత్వ విశ్లేషణా గ్రంథాలు, నాలుగు కవితా సంపుటులు వెలువరించిన అలుపెరుగని సాహితీ యోధుడు ఆచార్య రాచపాళెంకు స్పందన అనంత కవుల వేదిక జీవన సాఫల్య పురస్కారమును ప్రకటించిన విషయం తెలిసిందే. 16 మంది ఆధునిక అనంత కవుల కవిత్వ విశ్లేషణా వ్యాసాల సంపుటి అనంత కవిత్వంను ప్రజా వైద్యశాల వైద్యులు డా.పి.ప్రసూన ఆవిష్కరిస్తారు. డా.శాంతి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయం ఆచార్యులు యంయం వినోదిని ప్రముఖ విమర్శకులు తూముచర్ల రాజారామ్, డా.యస్ షమీ ఉల్లా ఆచార్య రాచపాళెం సాహితీ ప్రస్థానంపై ప్రసంగిస్తారు. అనంత ఆధునిక సాహితీ దిగ్గజమైన ఆచార్య రాచపాళెం సాహిత్య కృషికి గుర్తింపుగా జరుగుతున్న పుస్తకాశిష్కరణ, పురస్కార ప్రధాన సభకు సాహిత్యబిమానులందరూ తప్పక విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా స్పందన అనంత కవుల వేదిక అధ్యక్షులు తూముచర్ల రాజారామ్, ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర్‌శాస్త్రి సయుంక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు.

## భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వాడాలి

**నార్పల, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

పంటలు సాగు చేసే ప్రతి రైతు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వాడాలని జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ పేర్కొన్నారు. నార్పల మండలంలో బండ్లపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారులు ప్రపంచ నేలల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరము డిసెంబర్ 5 తేదీన ప్రపంచ నేలల దినోత్సవం నిర్వహించడం జరుగుతోందని మండల వ్యవసాయాధికారి చిన్నవీరాస్వామి తెలిపారు. ఈ సంవత్సరము బండ్లపల్లి గ్రామంలో ఈకార్యక్రమంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ పంటలు సాగు చేసే ప్రతి రైతు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వాడి పెట్టుబడిని తగ్గించి పంటలు దిగుబడిని పెంచుకొని తద్వారా ఆదాయాన్ని పెంచుకొనవలెనని వివరించారు. భూసార పరీక్ష కేంద్రం అనంతపురం వ్యవసాయ సంచాలకులు రోజా మాట్లాడుతూ విద్యార్థులు మరియు రైతులు నేల స్వభావము మరియు వాటి సంరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, వ్యవసాయ పరిశోధన స్థానము రేకులకుంట, వ్యవసాయ శాస్త్రవేత్త విజయ శేఖర్ బాబు, భూసార పరీక్ష కేంద్రం అనంతపురం, సహాయ వ్యవసాయ సంచాలకులు రోజా పుష్పలత, తాడిపత్రి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు, శ్రీ చంగల్ రాయుడు, జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ బండ్లపల్లి హెడ్మాస్టర్, శేషగిరి, మండల వ్యవసాయ అధికారి చెన్న వీరస్వామి, జడ్పీహెచ్‌ఎస్ విద్యా కమిటీ చైర్మన్, మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి రాము నార్పల మండలంలోని రైతు సేవా కేంద్రాల అధికారులు, జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ విద్యార్థులు బండ్లపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను పరిష్కరించాలి

**అనంతపురం క్లాక్ టవర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



రామ్ భూపాల్

ఈ నెల 8 నుండి ప్రారంభమవుతున్న రెవెన్యూ సదస్సులు భూ సమస్యల పరిష్కారానికి తోడ్పడాలని సిపిఎం జిల్లా కమిటీ కోరింది. గతంలో భూ సర్వే చేసిన సందర్భంగా వచ్చిన సమస్యలు పరిష్కారం కావాలంటే ఉభయ రైతుల అంగీకరిస్తే రెవెన్యూ సదస్సులోనే ఆన్లైన్లో నమోదు చేయడానికి ఎమ్మార్వోలకు లాగిన్ ఇవ్వాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్ డిమాండ్ చేశారు. జాయింట్ ఎల్పీఎం పెట్టిన భూముల వివరాలకు ఈ గ్రామ సభల్లో పరిష్కారం చేయడం ద్వారా గ్రామాల్లో భూ సమస్యలు కొంతమేరకు తగ్గుతాయి. రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు ఇచ్చిన ప్రతి రైతుకు రసీదు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినా గతంలో అమలు కాలేదు. సమస్యల అర్జీలు రశీదులు ఖచ్చితంగా ఇచ్చేటట్లు జిల్లా ఉన్నతాధికారులు కింది స్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి. గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను తక్షణం పరిష్కారం చేయాలి. సర్వే పూర్తయిన గ్రామాలలో పాత రికార్డు అయిన లేదా కొత్తగా సర్వే చేసిన రికార్డ్ అయిన ఆన్లైన్లో ఉంచాలి. భూ సమస్యలను పరిష్కరించే విధంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని వి. రాంభూపాల్ ప్రభుత్వాన్ని కోరారు.

## ఉత్తమ ఫోటో గ్రాఫర్ అవార్డు గ్రహీతకు సన్మానం



ఫోటో గ్రాఫర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

ఉత్తమజాతీయ ఫోటో గ్రాఫర్ అవార్డు గ్రహీత మహబూబ్ బాషాను ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ, ఫైట్ ఫర్ రైట్స్ సాకే హరి ఆధ్వర్యంలో గురువారం అనంతపురం నగరం ప్రెస్ క్లబ్‌లో ఘనంగా సన్మానించారు. సాకే హరి, కెపి.రాజులు మాట్లాడుతూ.. అవార్డు గ్రహీత భాష 30 ఏళ్లుగా జర్నలిజం వృత్తిలో ఫోటో గ్రాఫర్‌గా పనిచేస్తూ అనేక సామాజిక కోణాలలోని ఫోటోలను చిత్రీకరించి ఇప్పటికే మూడు పర్యాయాలు అవార్డులు తీసుకోవడం గొప్ప విషయమన్నారు. అందులో అనంతపురం నగరాన్ని వరదల్లో ముంతెచ్చినప్పుడు నష్టపోయిన బాధజతులను ఆదుకునే సాయం చేయడానికి భాష శ్రమటోర్చి తీసిన ఫోటోలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బాబురా మాల మహానాడు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ, బేడ బుడగ జంగం, బహుజన, యువసేన, ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం సమత సైనిక దళ్, పూసల సంఘం తరిమెల రాజు, ఓబులేసు, సాకే చిరంజీవి, శిరీషాల అంజి, అడ్వకేట్ హరి, కావేటి ఉమామహేశ్వరి, సుగుమంచి శ్రీనివాసులు, ఖాదర్ బాషా, శంకర్‌రెడ్డి, సాకే సుధాకర్, పూసల శ్రీరాములు, రామకృష్ణ, దిలీప్, వెంకటేష్, హనుమంతు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల దినోత్సవ కరపత్రాలు విడుదల



కరపత్రాలను విడుదల చేస్తున్న

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహము ముందు ఈ నెల 15న ఉదయం 10 గంటలకు ఎన్‌జిఓ హోంలో జరిగే 65వ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంకు ఉమ్మడి అనంతపురం జిల్లా నల్లమాడ నుంచి ప్రతి ఒక్క వికలాంగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ కరపర్తఆలను విడుదల చేశారు. అనంతరం విహెచ్‌ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న మాట్లాడుతూ.. వికలాంగుల హక్కుల పోరాట సమితి మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పడిన తర్వాత వికలాంగులకు సమాజంలో మంచి గుర్తింపు రిజర్వేషన్‌లలో భాగస్వామ్యం వికలాంగుల చట్టం పెన్షన్ల పెంపు మ్యారేజ్ ఇన్సెంటివ్ పెంపు బ్యాక్‌లాగ్ పోస్టులు ఇలాంటి తదితర వాటితో పాటు ఈ సమాజంలో వికలాంగులకు వెలుగులోకి తెచ్చిన వ్యక్తి మందకృష్ణ మాదిగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నతోపాటు ఎంపిఎస్‌పి ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు డాక్టర్ స్రామాట్ మధు, విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు జానకీ రాముడు, విహెచ్‌పిఎస్ నగర అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, చినరాయుడు, ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకుల కుంట రామాంజినేయులు, ఎమ్మార్పిఎస్ మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి, హెచ్‌పిఎస్ మహిళ అధ్యక్షురాలు రాప్తాడు జయమ్మ, విహెచ్‌పిఎస్ మహిళ విభాగం నాయకురాలు హుసేన్‌బి తాడిమర్రి జయమ్మ, వరాలమ్మ, సంధ్యమమత లక్ష్మమ్మ, సుబ్బమ్మ, విజయశ్రీ తదితరులు పాల్గొని కరపత్రాలను విడుదల చేశారు.

## వాతావరణ అంశంపై నేషనల్ ఒలంపియాడ్

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వారి ఉత్తర్వుల మేరకు భారత్ వాతావరణ శాఖ వారు దేశ వ్యాప్తంగా 8, 9, 11 తరగతులు చదువుతున్న విద్యార్థులకు వాతావరణ అంశంపై నేషనల్ ఒలంపియాడ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్‌బాబు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వాతావరణ శాఖ ఏర్పడి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇండియన్ మెట్రోలజికల్ డిపార్ట్‌మెంట్, సౌత్ ఆసియా మెట్రోలజికల్ అసోషియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తోందని, ఆన్‌లైన్ పోటీ పరీక్షల్లో పాల్గొనేల విద్యార్థులను ప్రోత్సహించాలని తెలిపారు. రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి విజేతలకు ఆకర్షనీయమైన బహుమతులు ప్రధానం చేయబడుతాయని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## యేసుప్రభువు లోకరక్షకుడు పాప వియోచన కొరకు దేవుడు మనిషిగా పుట్టాడు

- ఫ్రీ క్రిస్మస్ వేడుకలలో నెహెమ్యా రెడ్డివారి నాగరాజు.

**అనంతపురం రూరల్, డిసెంబర్05 ప్రభాతవార్త:**





సమావేశంలో మాట్లాడుతున్న నెహెమ్యా రెడ్డివారి నాగరాజు

యేసు ప్రభువు లోక రక్షకుడు పాప వియోచన కొరకు దేవుడు మనిషిగా పుట్టాడం జరిగిందని పాస్టర్ బిషప్, ప్రభాకర్ రెడ్డి, జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు పేర్కొన్నారు. గురువారం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలను రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆయన హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు ప్రభువు లోకరక్షకుడు లోకంలో చేయు పాపములు వియోచన కొరకు దేవుడు మనిషిగా పుట్టి మానవులు చేయు పాపములను భరించి మానవ జాతికి రక్షణగా ఉండి నిత్య జీవనం కలుగచేయటం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం క్రిస్మస్‌కు రెండు వారాలు ముందుగా ఫ్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ సంవత్సరం గురువారం జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు ఆధ్వర్యంలో అనంత రూరల్ మండలం చిన్నంపల్లి పంచాయితీ సజ్జలకాలువలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషమన్నారు. అనంతరం వారు కేక్ కట్ చేసి 2025 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రదర్స్ సబస్టియన్ రాజు, ఎస్తరు ప్రభాకర్‌రెడ్డి, సంఘం నాయకులు పాస్టర్లు మనష్, మార్క్, ఆనంద్, శాంతవర్ధన్, జహంగీర్ జాషువా, బిషప్ వాసు అనిల్ కాంత్, ఎలీషా, రోజ్లీ రాజేష్, స్వరూప్, ప్రెస్కిలా, అనంత మరియు కర్ణాటక రాష్ట్ర దైవసేవాకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ ఉప కేంద్రాలు, తలుపూరు ప్రధాన రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన



తలుపూరు తారు రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న మండల ఇంఛార్జ్ ధర్మవరపు బాలాజీ, అధికారులు, నాయకులు

**ఆత్మకూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గొరిదిండ్ల, తోపుదుర్తి, తలుపూరు గ్రామాలల్లో పలు అభివృద్ధి పనులకు టిడిపి మండల ఇంఛార్జ్ ధర్మవరపు బాలాజీ శ్రీకారం చుట్టారు. గురువారం గొరిదిండ్ల, తోపుదుర్తి గ్రామాల రైతుల లోఓల్టేజ్ సమస్య తీర్చుటకు రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత మంజూరు చేయించిన నూతన విద్యుత్ ఉప కేంద్రాలను, కళ్యాణదుర్గం హైవే నుంచి తలుపూరు గ్రామానికి వెళ్లె ప్రధాన రహదారి తారు రోడ్డు నిర్మాణ పనులుకు మండల ఇంఛార్జ్ ధర్మవరపు బాలాజీ, మండల టిడిపి నాయకులు శంకుస్థాపన కార్యక్రమం నిర్వాహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలుపూరు గ్రామానికి సరైన రోడ్డు మార్గం లేక ప్రజలుకు ఇబ్బందిగా ఉండేదని, ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో గ్రామానికి తారు రోడ్డు మంజూరైందని, వాటి రోడ్డు నిర్మాణ పనులుకు రూ,1 కోటి, విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణ పనులకు 1.5 కోట్లు రూపాయలు నిధులు మంజూరైయని తెలిపారు. మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు సంక్రాంతి పండుగకు పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులకు మండల ఇంఛార్జ్ బాలాజీ సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, మండల కన్వీనర్ శ్రీనివాసులు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు నారాయణస్వామి, మండల టిడిపి నాయకులు అశ్వత్‌రెడ్డి, సందీప్‌బాబు, బండి పరుశురాం, పాపంపల్లి శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ లక్ష్మినాయక్, ఎంపిడిఓ లక్ష్మినరసింహులు, ఈఓఆర్డీ కామాక్షి, విద్యుత్ ఏఈ దాస్, మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఎంపిపి భోగాతి మరింత ఉన్నతంగా ఎదగాలి

- వైసిపి నేత లావనూరు మధుసూధన్‌రెడ్డి

**పామిడి, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



ఎంపిపి భోగాతికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న లావనూరు మధుసూధన్‌రెడ్డి బృందం

ఎంపిపి భోగాతి మురళీమోహన్ రెడ్డి రాజకీయంగా మరింత ఉన్నతంగా ఎదగాలని జడ్పిటిసి సభ్యురాలు లావనూరు శోభామధుసూధనరెడ్డి భర్త వైసీపీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూధన్‌రెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎంపిపి భోగాతి మురళీమోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండలానికి చెందిన అధికారులు వైసీపీ శ్రేణులు ఆయనకు శుభాకాంక్షలను తెలియజేస్తూ జన్మదిన కేకును కట్ చేసి సన్మానించారు. వైసీపీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, నీలూరు హరినాథరెడ్డి, వెంకటరామిరెడ్డి, అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 8న ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

2024-25 విద్యా సంవత్సరమునకు గాను జరగనున్న జాతీయ ఉపకార వేతనం పరీక్ష (ఎన్‌ఎంఎంఎస్) ఈ నెల 8న ఆదివారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1 :00 వరకు జరుగునని డిఇఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు 3665 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలో 16 పరీక్షా కేంద్రాల కేటాయించడం జరిగినది. ఇందుకు సంబంధించిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌ల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ పరీక్షకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. విద్యార్థుల హాల్ టికెట్స్‌లను ప్రభుత్వ పరీక్షల సంంచాలకుల వారి కార్యాలయం వెబ్‌సైట్‌లో స్కూల్ లాగిన్‌లో అందుబాటులో ఉంచామన్నారు. సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల యు-డైస్ కోడ్‌ను ఉపయోగించి లాగిన్ ద్వారా తమ పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు అలియజేయవలసిందిగా తెలిపారు.

## పరిశ్రమల వివరాల నమోదుపై సర్వే

- ఎంపిడిఓ తేజోష్ణ వెల్లడి

**పామిడి, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల వివరాల నమోదుపై చేపడుతున్న సర్వేను జనవరి నెలాఖరులో పూర్తి చేయాలని గురువారం గ్రామ సచివాలయ సిబ్బందిని ఎంపిడిఓ తేజోష్ణ ఆదేశించారు. సర్వేలో నమోదైన సూక్షమ చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు గుర్తింపు సంఖ్య కేటాయించబడుతుందని తద్వారా రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల విధానాల నుంచి వచ్చే వివిధ రాయితీలు సౌకరార్యలను పొందవచ్చని తెలిపారు. ఇదే క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఎంఎస్‌ఎంఈ ప్రోత్సాహకాలు రాయితీలు వర్తిస్తాయని తెలియజేస్తూ ఆయా ప్రభుత్వాలు ఆహ్వానిస్తున్న టెండర్లలో కూడా అర్హత పొందుతారని వివరించారు. మండలంలో గ్రామ సచివాలయ సిబ్బంది చేపడుతున్న సర్వేలో వర్తక వాణిజ్య సంఘాలు సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల వివరాలను నమోదు చేసుకోవాలని ఎంపిడిఓ తేజోష్ణ కోరారు.

04ATP13_04ATP13.qxd 05-12-2024 PM 10:38 Page 1



## తెలుగు తమ్ముళ్ల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలువ



తెదేపా నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**కణేకల్లు, డిసెంబర్ 05 ప్రభాతవార్త:**
కణేకల్లు మండల కేంద్రంలోని అరుణపూర్ణేశ్వర రైస్ మిల్ నందు తెలుగుదేశం పార్టీ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరు కలిసి కణేకల్లు గ్రామంలోన ఓటు సభ్యత్వం గురించి మరియు కణేకల్లు మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధిపై చర్చించారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శ్రీ చిక్కనేశ్వర దేవాలయంలో జరిగిన ఓ వివాహానికి హాజరై ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనందరాజులు, చంద్రశేఖర్ గుప్తా, ఎల్ఐసి గోపాల్, నాగభూషణం, గోపులాపురం ఆది, ముజ్జు, లాలెప్ప, కవిటు మాబు, బాలినేని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పోరాటానికి సిద్ధం కావాలి

### - సమన్వయకర్త తలారి రంగయ్య పిలుపు



నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ప్రసంగిస్తున్న సమన్వయకర్త తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం, డిసెంబర్ 5 ప్రభాతవార్త**
అధికార టిడిపి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ఎండగడుతూ,ఎన్నికల హామీలుగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో విఫలం చెందిన వైనాలను, ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుడుగా రాజకీయ పోరాటానికి సిద్ధం కావాలని, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చిన కార్యకర్తలు నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు, పార్టీ కోసం కష్టపడిన నాయకుల సేవలను గుర్తించి వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా 29 అనుబంధ సంఘాలకు ఆయా మండల నాయకుల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతినిధులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో పార్టీ కోసం నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలు నాయకులకు ప్రాధాన్యత నిచ్చేలా మండల నాయకులు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం కుందుర్పి, కంబదూరు, బ్రహ్మసముద్రం, శెట్టూరు మండలాల పరిధిలో మండల నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్షలు నిర్వహించి అనుబంధ సంఘాల ప్రతినిధులను ప్రజాస్వామ్యబద్ధంగా ఎంపిక చేసిన వారిని ప్రకటించారు. అనుబంధ సంఘాల ప్రతినిధులుగా ఎన్నికైన వారు గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు, గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేస్తూ, అధికార టిడిపి కూటమి ప్రభుత్వం సాగిస్తున్న విధానాలపై పోరాటానికి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, సీనియర్ వైకాపా నేత ఉమామహేశ్వర నాయుడు, దొడగట్ట నారాయణ, కొల్లప్ప, న్యాయవాది హనుమంత రెడ్డి, రఘునాథరెడ్డి, మహిళా నాయకురాలు చందన శివాజీ, గుప్త తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళితే సకలాంగులకు ధీటుగా దివ్యాంగులు

### -టిడిపి మాజీ ఎంఎల్సి గుండమల తిప్పేస్వామి



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్సి గుండుమల తిప్పేస్వామి

**అమరాపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలను గురువారం శ్రీసిద్ధేశ్వర మండల వికలాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంఎల్సి గుండుమల తిప్పేస్వామి, ఆర్డీటి రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున, ఎంఇఒ రాఘవయ్య, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, ఎస్సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు .జయకుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్సి గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళితే సకలాంగులకు ధీటుగా ప్రతిభ చాటుతారన్నారు. వికలాంగుల కోసం ప్రభుత్వం అనేక చట్టాలు తీసుకరావడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. వికలాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడంతో పాటు ఉన్నత విద్య చదవడానికి కూడా అవకాశం వుందన్నారు. ప్రతి ఒక్కరూ పిల్లలను బాగా చదివించి మీకుటుంబాలకు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఆర్డీటి సంస్థ కృషి అభినందనీయమన్నారు. అదేవిధంగా ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం వికలాంగులకు పెన్షన్లను 6 వేలు, 15 వేల రూపాయల వరకు పెంచి వారి జీవితాల్లో వెలుగు నింపారన్నారు. ఇళ్లు, రేషన్‌కార్డులు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని పార్టీలకు అతీతంగా అర్హులకు న్యాయం చేయడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం ఆర్డీటి ఆర్డి మల్లికార్జున మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు అభివృద్ధితో పాటు బాల్య వివాహాలనిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల వికలాంగుల సమాఖ్య సభ్యులు మాట్లాడుతూ వికలాంగుల అభివృద్ధి కోసం సత్వరమే సమావేశం ఏర్పాటుకు ప్రత్యేక భవన నిర్మాణం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సమాఖ్య అధ్యక్షులు ఓంకార్,ఉపాధ్యక్షులు కమలమ్మ, కార్యదర్శి నిజలింగప్ప, సహ కార్యదర్శి శివన్న, ట్రెజరర్ రంగనాథ్, ఆర్డీటి గ్రూప్ ఆర్గనైజర్ శ్రీరాములు, టిడిపి నాయకులు రఘు, నవీన్, శివలింగప్ప, డీలర్ తిప్పేస్వామి, నిరంజన్, ప్రభాకర్, చన్నప్ప, స్టూడియో హనుమంతు, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, గురుసిద్ధప్ప, మంజునాథ్‌యాదవ్, పేలుబండ రామన్న, శివరాజ్‌యాదవ్, మంజుతారక్, తమ్మరాయప్ప, లింగరాజు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఓబి నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన వారికి పూర్తి స్థాయిలో పరిహారం ఇవ్వండి

### - సమస్యల్ని ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లిన పరిటాల శ్రీరామ్



ఆర్డీఓకు సమస్యలను వివరిస్తున్న పరిటాల శ్రీరామ్

**ధర్మవరం రూరల్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**
ధర్మవరం నియోకవర్గంలో పలు సమస్యల్ని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ఆర్డీఓ మహేష్ దృష్టికి తీసుకెళ్లారు. గత రెండు మూడు రోజులుగా పలు సమస్యలపై ప్రజలు పరిటాల శ్రీరామ్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో ఈ సమస య్యల్ని ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో ప్రధానంగా కదిరి రైల్వే గేట్ వద్ద (ఆర్ఓబి) రైల్వే ఓవర్ బ్రిడ్జ్ కింద నిర్మాణం కోసం ఇళ్లు కోల్పోయిన బాధితులకు సరైన పరిహారం అందలేదు. గతంలో ఈ అంశంలో బాధజతుల పక్షాన శ్రీరామ్ పోరాడారు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ పనులు ప్రారంభం కావడంతో బాధితులు తమకు పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు. దీంతో బాధితులతో కలిసి శ్రీరామ్ ఆర్డీఓని కలిసి సమస్యలను వివరించారు. ఇళ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నేటి ధరల ప్రకారం పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ధర్మవరంలోని హిందూ స్మశాన వాటిక, ముస్లింలకు చెందిన ఖబరస్తాన్ సమస్యల్ని కూడా ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. అన్ని అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని ఆర్డీఓ మహేష్, పరిటాల శ్రీరామ్‌కి హామీ ఇచ్చారు.

## గొడవలకు వెళ్ళకండి ప్రశాంతంగా జీవించండి... జిల్లా ఎస్పీ వి.రత్న

**కనగానపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త**
మండలం పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామాలైన తగరకుంట,కనగానపల్లి గ్రామాలను గురువారం జిల్లా ఎస్పీ వి. రత్న సందర్శించారు.గ్రామస్తులతో జిల్లాఎస్పి మమేకమై గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫ్యాక్షన్ గొడవలకు వెళ్లడం వల్ల కుటుంబాలు చిన్నాభిన్నమైపోతాయని అన్నారు.పిల్లలను దృష్టిలోఉంచుకొని వాటికి స్వస్తిపలకాలని సూచించారు. గ్రామంలో ఉన్న ప్రజలందరూ గొడవలకు దూరంగా ఉంటూ సోదర భావంతో మెలగాలన్నారు.సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మహిళలు చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎస్పీ వెంట ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు, సిఐ శ్రీధర్ ఎస్సై మహమ్మద్ రిజ్వాన్, సిబ్బంది ఉన్నారు.

## రైతులు భూసారాన్ని పెంచుకోండి- ఏఓ

**అగళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త**
మండల పరిధిలోని ఇనగలూరు రైతు సేవా కేంద్రంలో ప్రపంచ నేల దినోత్సవం గురించి వ్యవసాయ అధికారి శేఖర్‌నాయక్ రైతులకు అవగాహన కల్పించారు. రైతులు విరివిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ భూములను సారవంతం చేసుకోవాలని రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి క్రమంగా సేంద్రీయ వ్యవసాయానికి అడుగులు వేయాలని కోరారు. ప్రతి రైతు రైతు సేవా కేంద్రంలో తమ పొలం మట్టి నమూనాను ఇచ్చి భూసార పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. సారవంతంగా భూములు ఉంటేనే నాణ్యమైన దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## 35 కోట్లతో హ్యాండ్లూమ్ క్లస్టర్ మంజూరు



మాట్లాడుతున్న మండల ప్రజా పరిషత్ అధికారి సాయిమనోహర్

**ధర్మవరం రూరల్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**
జాతీయ చేనేత అభివృద్ధి పథకం క ఇంద ఎన్‌హెచ్‌డిపి 35 కోట్లతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ మంజూరు కావడం జరిగిందని మండల ప్రజా పరిషత్ అధికారి సాయిమనోహర్ తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ధర్మవరం మండలం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 10 ఎకరాల విస్తీర్ణంలో ఇలాంటి ప్రాజెక్ట్ ప్రారంభం జరగడం చాలా గర్వించ దగ్గ విషయమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిడిఓ సాయి మనోహర్ అధ్యక్షతన కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ విశ్వజిత్, నాగేశ్వరరావులు మండల పరిధిలోని సచివాలయ సెక్రెటరీలకు వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు, డిపిఆర్ క్లస్టర్ బేస్ లైన్ సర్వే శిక్షణ నిర్వహించడం జరిగింది. మండల అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ) ఎస్.సాయిమనోహర్ ఈ ప్రాజెక్ట్ మ ంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇది ధర్మవరం చేనేతరంగానికి ప్రాచీన గౌరవాన్ని పునరుద్ధరిస్తుందని, పట్టు పరిశ్రమకు మరింత కీర్తి తీసుకొస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. రాబోయే అభివృద్ధికి ఇది మొదటి ఘట్టంగా తెలిపారు.

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంఎల్సి గుండుమల తిప్పేస్వామి



షాపును ప్రారంభిస్తున్న దృశ్యం

**అమరాపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త**
అమరాపురంలో పలు షాపుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో గురువారం మాజీ ఎంఎల్సి గుండు మల తిప్పేస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని పూజల్లో పాల్గొన్నారు. ప్రశాం త్ మొబైల్స్, హోం అప్లైయర్స్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అదేవిధంగా టిడిపి నాయకులు కెంకెర తమ్మరాయ ప్పకు చెందిన శ్రీరామ జనరల్‌స్టోర్స్‌ను కూడా మాజీ ఎంఎల్సి ప్రారంభించా రు. ఈ సందర్భంగా ప్రముఖులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, ఎస్సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శివరాజ్‌యాదవ్, టిడిపి నాయకులు రఘు, నవీన్, శివలింగప్ప, డీలర్ తిప్పేస్వామి, నిరంజన్, ప్రభాకర్, చన్నప్ప, స్టూడియో హనుమంతు, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, గురుసిద్ధప్ప, మంజునాథ్‌యాదవ్, పేలుబండ రామన్న, మంజుతారక్, తమ్మరాయప్ప, లింగరాజు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యలు అధికారులకు పట్టవా...?

### - మండల కేంద్రంలో ఇలాంటి పరిస్థితి ఉంటే గ్రామాల మాటేమి

**బ్రహ్మసముద్రం డిసెంబర్ 5 ప్రభాతవార్త**



తోపుడు బండ్లలో ప్రజలునీరు తెస్తున్న దృశ్యం

మండల కేంద్రం నందు సాక్షాత్తు తహసీల్దార్ కార్యాలయం ముందున్నకాలనివాసులకు గత పదిరోజులుగా త్రాగునీరు రాక ప్రజలు నానా అవస్థలు పడుతూ సుమారు ఒక కీలోమీటర్ దూరం నుండి తీసికెళుతున్నారు. అధికారులను.విచారిస్తే ఒకరు మోటార్ కాలిపోయిందని .మరొకరు విద్యుత్ వైర్ తెగిపోయిందని ఒకరిమీద ఒకరు చెప్పుకుంటూ తిరగడమేనా అధికారుల పని గ్రామస్తులు వాపోతున్నారు. పంచాయితీలకు వచ్చిన గ్రాంట్లు ఏమయినట్టు . ఒక జిల్లా అధికారులు జల్ జీవన్ మిషన్ ద్వారా త్రాగునీటి సమస్యలు తీర్చండ ని మొత్తు కుంటుంటే ఇక్కడి అధికారులకు చీమకుట్టినట్టుగూడా లేదు.ఇకనైనా అధికారులు స్పందించి త్రాగునీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కూలడానికి సిద్ధంగా ఉన్న ఓవర్ హెడ్ నీటిట్యాంక్

### - పట్టించుకోని అధికారులు

**బ్రహ్మసముద్రం. డిసెంబర్.5. ప్రభాతవార్త**



ఓవర్ హెడ్ ట్యాంక్ బీటలు వారిన దృశ్యం

మండల పరిధిలోని బుడిమేపల్లి గ్రామము నందు పాఠశాల ఆవరణలో గత ౨ లోఓ వర్ హెడ్ ట్యాంక్ నిర్మించారు గ్రామానికి మొత్తం ఈ ట్యాంక్ కుండా త్రాగు నీటిని సప్లే చేయుచున్నారు.ప్రస్తుతం సదరు ఓవర్ హెడ్ ట్యాంక్ బీటలు వారి కూలడానికి సిద్ధంగా ఉంది.ఇంతవరకు అదికారులకు ఎన్నిసార్లు విన్నవించుకొన్నా పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తులు తెలియ చేశారు.పొరపాటున సదరుట్యాంక్ కూలి కూలిపోతే ఒకవేళ పాఠశాల యందుగల విద్యార్థులకు జరుగరానిది జరిగితే ఎవ్వరూ బద్యులని గ్రామస్తులు తెలియ చేశారు.కన్నేపల్లి గ్రామము నందు గల పంచాయతీ కార్యదర్శి.ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఏమి విధులు నిర్వర్తిస్తున్నారు ఇలాంటివి చూడడానికి సైతం వీరికి సమయం దొరక లేదా? ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ఓ వర్ హెడ్ ట్యాంక్ విషయం పరిశీలించి తక్షణం తగుజాగ్రత్తలు చేపట్టాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

## మండలంలో పలు అనుబంధ సంస్థలకు అధ్యక్షులు నియామకం



ఎన్నికైన వారిని సన్మానిస్తున్న దృశ్యం

**శెట్టూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త**
వైఎస్ఆర్‌సిపి పార్టీలు కష్ట పడ్డా ప్రతి కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని మరొకసారి నిరూపించారు. మండలంలో ఎక్కడో మారుమూల ప్రాంతంలో ఉన్న ముచ్చలపల్లికి చెందిన సాధారణ కార్యక్రర్తను నేడు, తాలూకా బిసి సెల్, స్థానం కల్పించారు. మరొక కార్యకర్తల చెర్లోపల్లి గ్రామానికి చెందిన కాం శీను ట్రేడ్ యూనియన్‌లో స్థానం క ల్పించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి ఈ కార్యవర్గాలకు ఎంపిక చేసినందుకు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి, అలాగే కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య, ఉమామహేశ్వర నాయుడు, బోయ తిప్పేస్వామి, శెట్టూరు మండల జడ్పిటిసి, మండల నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉపాధ్యాయుని మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

### - ఎపిటిఎఫ్ కుందుర్పి మండల శాఖ నేతలు



మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ కుందుర్పి శాఖ మండల నేతలు

**శెట్టూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త**
అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఇజాజ్ అహ్మద్ మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించడంతోపాటు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చ ర్యలు తీసుకోవాలని ఎపిటిఎఫ్ కుందుర్పి మండల శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు రూపొందుతుంది అన్న కొఠారి కమిషన్ వ్యాఖ్యలు నిరర్థకం. ఉపాధ్యాయులు పాఠశాల తరగతి గదిలో చదువు చెప్పడం చాలా కష్టతరం అవుతుందున్నారు. ఉపాధ్యాయుని మృతిపై సమగ్ర విచారణ జరగాలని, మరొకసారి ఏ ఉపాధ్యాయుడుపై దాడి, చనిపోవటం గాని జరగకుండా ఉండే విధంగా దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలన్నారు. విద్యార్థుల దాడిలోనే ఉపాధ్యాయుడు మరణించారని వస్తున్న వార్తలతో సమాజం ఎటుపోతోందన్న ఆందోళన కలుగుతోందన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాజకీయాలకు అతీతంగా నిస్పాక్షిక విచారణ జరిపి దోషులకు శిక్ష పడే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ చేసి భవిష్యత్ క ఆర్యచరణపై ఉపాధ్యాయ సంఘాలతో వెంటనే ప్రభుత్వం చర్చించాలని ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి.బొమ్మయ్య, మాజీ రాష్ట్ర కౌన్సిలర్ బిసి తిమ్మప్ప, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు ఈరప్ప, మ ఆజీ రాష్ట్ర కౌన్సిలర్ రామప్ప, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు సంగప్ప, మండల శాఖ అధ్యక్షులు మంజునాథ్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ బసవరాజు, రవికుమార్ రామకృష్ణ కోరారు.

## నేడు నుండి రెవెన్యూ సదస్సులు

**చిలమత్తూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త**
చిలమత్తూరు మండలంలో శుక్రవారం నుండి జనవరి 2వతేదీ వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ తహశీల్దార్ యూనస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందన్నారు. రెవెన్యూ సమస్యలు ఏవైనా వుంటే అర్జీల రూపంలో అందచేయాలన్నారు. ఇందులో పరిష్కారమయ్యే సమస్యలను అక్కడే పరిష్కరించడం జరుగుతుందని ఇతరత్రా రెవెన్యూ సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం శెట్టిపల్లి, 10న చాగలేరు. 11న యగ్నిశెట్టిపల్లి, 12న చౌడిరెడ్డిపల్లి, 13న కోడూరు. 16న టేకులోడు, 17న హుసేన్‌పురం, 18న సోమగుట్ట, 19న వీరాపురం, 20న కొడికొండ, 21న మద్రిమాకులపల్లి, నారముద్దేపల్లి, 24న ముసలపల్లి, 26న ఎస్.ముదిరెడ్డిపల్లి, యర్రసింగేపల్లి, 27న దేమకేతేపల్లి, 31న సుబ్బారావుపేట, జనవరి 2న కానుగమాకులపల్లి, కంబాలదిన్నెలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

## పెద్దవడుగూరులో పర్యటించిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



మండల నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**పెద్దవడుగూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త**
పెద్దవడుగూరులో ఎమ్మెలేన జె.సి అశ్మిత్‌రెడ్డి గురువారం పర్యటించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల బాగోగులతో పాటు రైతులు పండించిన పత్తి పంటకు గిట్టుబాటు ధర గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. పత్తిలో తేమశాతం ఎక్కువ వుందని పత్తి ధరను తగ్గించి సిసిఐ వారు కొనుగోలు చేస్తున్నారన్న విషయాన్ని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకరాగా ఎమ్మెల్యే తక్షణం సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్దవడుగూరులోని ముస్లిం సోదరులు వారి స్మశానవాటిక స్థలం కబ్జాకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నవడుగూరు దివాకర్‌రెడ్డి, వేల్పుల గంగరాజు, కటిక హరికృష్ణరావు, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి, పి.హరినాథ్‌రెడ్డి, ఆవులంపల్లి కేశవరెడ్డి, దిమ్మగుడి రాజారెడ్డి, ఎద్దుల సూర్యనారాయణరెడ్డి, తలారి లక్ష్మినారాయణ, టైలర్ బాష, పరదేశి నారాయణస్వామి, చిరంజీవి, నాగరాజు, మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా ఉండాలంటే అవగాహన ముఖ్యం

- జిల్లా ఎస్పీ ఆదేశాలతో కూడేరు మండలం బ్రహ్మణపల్లి వివిధ క్యాంపులో అవగాహన కార్యక్రమం
-జిల్లా పోలీస్ సైబర్ విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ




అవగాహన కల్పిస్తున్న దృశ్యం



**అనంతపురం, డిసెంబర్ 5, ప్రభాతవార్త బ్యూరో**
సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా ఉండాలంటే అవగాహన ముఖ్యమని అనంతపురం జిల్లా పోలీస్ సైబర్ విభాగం పోలీసులు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ।శీశీ గారి ఆదేశాలతో కూడేరు మండలం బ్రహ్మణపల్లి వివిధ క్యాంపులో ఎన్సీసీ కేడెట్లకు సైబర్ మోసాలపై అవగాహన చేశారు. కొరియర్ పేరుతో జరిగే మోసాలు, చైల్డ్ ఫోర్నో గ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటీపీ మోసాలు, ఫేక్ లోన్ యాప్స్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు, లక్షలు పెట్టుబడి పెడితే కోట్లు ఇస్తామని నమ్మబలకడం,వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్, తదితర సైబర్ మోసాల గురించి క్షుణ్ణంగా వివరించారు. సైబర్ నేరానికి గురికాకుండా ఉండాలంటే ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలి? నేరం జరిగిన పక్షంలో ఏ విధంగా 1930 కు ఫిర్యాదు చెయ్యాలి? నేరం జరిగిన గంటలోపు (గోల్డెన్ అవర్) ఫిర్యాదు చేస్తే ఎటువంటి సత్ ఫలితాలు వస్తాయి, ఫిర్యాదు సమయంలో దర్యాప్తు అధికారులకి సమర్పించాల్సిన ఆధారాలు ఏమిటి వాటిని ఎలా సేకరించాలి? మొదలగు విషయాలపై కేడెట్లను చైతన్య పరిచారు. అనంతపురం పోలీస్ సైబర్ సెల్ సిబ్బంది హరికృష్ణ, రామాంజి మరియు 600 మంది ఎన్సీసీ కేడెట్లు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నాం

### - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ



కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం సిటీ, డిసెంబర్ 5 ప్రభాతవార్త**
గతంలో ఎన్నడూ లేని రీతిలో తమ పాలక వర్గం ఉద్యోగుల సంక్షేమానికి, వారి అభ్యున్నతికి పని చేస్తోందని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తూ మృతి చెందిన 12 మంది ఉద్యోగులకుటుంబీకులకు కారుణ్య నియామకం ద్వారా గురువారం ఉద్యోగ నియామక పత్రాలను జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఇన్‌చార్జ్ సిఇఓ వెంకట సుబ్బయ్యతోకలిసి అందజేశారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. తమ పాలకవర్గం హయాంలో అత్యధికంగా కారుణ్య నియామకాలు చేపట్టడంతోపాటు అటెండర్ నుంచి ఎంపిడిఓ వరకు వివిధ స్థాయిల్లో పదోన్నతులు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ప్రక్రియను కూడా పూర్తి చయడం జరిగిందని పేర్కొన్నారు. ఉద్యోగులు అంకిత భావంతో పని చేసే సంస్థకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యోగ నియామకాలు పొందిన వారు సమర్ధవంతంగా విధులను నిర్వర్తించి ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు ఏఓలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.